
*నీ చేతి బోణీ పంచకళ్యాణి అంటారు. ఆ బోణీ అందరికీ పలికినా - పెరటిచెట్టు మందుకు పనికిరాదు. అది అంతే!*

# విరిబోణీ బోణీ

గోగొళ్ల భానుమూర్తి



తిరుపతికి వెళ్తున్నాం మా ఆవిడా, నేనూనూ. రైలు గోదావరి స్టేషను దాటింది.

"పుస్తకాలు. వేంకటేశ్వర సుప్రభాతం, శతకాలు! కథలు - ఘంటసాల, సుశీలా మొన్ననే పాడిన లేటెస్టు సినిమా పాటల పుస్తకాలు-ఎవరికైనా కావాలా?చూడండి బాబు సినిమా పాటల పుస్తకం" ఒక స్టూడెంటు చేతిలో పెట్టేడు.

ఘంటసాల చచ్చిపోయి నాలుగు ఏళ్ళు కావస్తూవుంటే మొన్ననే పాడేడంటా వేమయ్యా? అన్నాడు ఒక ప్రయాణీకుడు.

అయ్యా పుస్తకంకొంటే తిరుపతిదాకా ప్రయాణం చేసేవారికి ఒక పందొంపుల్ల ఉచితం!

"మా గొప్ప బహుమతి లేవయ్యా!" అందరూ నవ్వేరు కానీ ఎవరూ కొనలేదు.

మా ఆవిడ "విష్ణు సహస్రనామం" తీసింది.

"ఇది ఎంత?"

"అమ్మా తమలాంటి వారిదగ్గర తప్పకుండా వుండవలసిన పుస్తకం. రూపాయిన్నర మాత్రమే ఉంచండమ్మా."

"రూపాయి కిస్తావా?"

"అమ్మా! పొద్దున్నే మీదే బోణీ-తీసుకోండి"

మా ఆవిడ పుస్తకం కొంది. ఒకొక్కరూ పుస్తకాలు కొనసాగేరు. బండి ఆగగానే ఇంకో పెట్లోకి ఎక్కాడు పుస్తకాలవాడు. మూడు స్టేషన్ల తరవాత మళ్ళీ మా పెట్లోకి ఎక్కాడు.

"అమ్మగారిది మంచి బోణీ! అమ్మా మీ చేతి బోణీవల్ల పుస్తకాలన్నీ అమ్మేశాను. రోజూ వస్తుండండమ్మా చిటికలో అమ్మేస్తాను.

"భలే వాడవయ్యా! నీ పుస్తకాల కోసం రోజూ ఎలా ప్రయాణం చేస్తారయ్యా?" అనేసి "లేడీ టికెట్ కలెక్టర్ జాబ్‌కి అప్లయ్ చెయ్యిపోనీ" అని మా ఆవిణ్ణి గిల్లాను.

తిరుపతి ప్రయాణం ముగిసింది. నేను బస్సు టిక్కెట్లు కొనడానికి క్యూలో చేరాను. నేను క్యూలో నుంచి రాగానే మా ఆవిడ చుట్టూ ఉంగరాలు. వడ్డికాసులు గాజులు, బొమ్మలు అమ్మేవాళ్ళు చేరార

"అమ్మా! మీ చేతితో ఒకటి తీసుకోండమ్మా ఎంతో కొంతివ్వండి."

మా ఆవిడ బాగ్‌నిండా పనికిరాని వస్తువులు చాలా చేరాయి అప్పటికే. నా వైపు చూసింది. నేను నిస్సహాయంగా చూసేను;



గొంగాళ భానుమూర్తి

లోకోపకారానికి అంతులేదా అన్నట్టు.

"అమ్మగారికి కావలిస్తే ఆవిడే కొంటారు. ఎందుకలా వేధిస్తారు?" అని ధైర్యంగా అవతలకి తిరిగి అన్నాను.

తరువాత తెలుసుకున్నాను. ఒక ఉంగరాలవాడి దగ్గర ఉంగరం కొందట! అదీ మా ఆవిడ బోణీయట! అయిదు నిమిషాలలో అన్ని ఉంగరాలు అమ్మివేశాడట! అమ్మగారి బోణీ పసిగట్టారు అక్కడున్న అమ్ముకొనేవాళ్ళు. ఇంకేం మా ఆవిడను చుట్టు ముట్టేశారు. పాపం! మా ఆవిడ కాదనలేకపోయింది. నేను మా ఆవిణ్ణి ఎలాగా కాదనలేను కదా!

* * *

"హల్లో! మూర్తీ"

"హల్లో రవీ."

"ఏమిటి తిరుపతి యాత్రకు వచ్చేరన్నమాట. ఏం చెల్లమ్మా బాగున్నావా?"

"బాగున్నా నన్నయ్యా"

"రవీ యిప్పుడేం చేస్తున్నావ్?

"ఇంత దాకా ఏమీ లేదు. ఇక్కడ ఒక ఫొటో స్టూడియో అమ్మేస్తూ వుంటే కొన్నాను. ఇవాళే ఓపెనింగు శర్మనీ, చెల్లాయిదే బోణీ."

రవి నా బాల్య స్నేహితుడు-తాసీల్దారు గారి అబ్బాయి. చిన్నప్పటి నుంచి జూలాయిగా తిరిగేవారు. తండ్రి సంపాదించిన ఆస్తి చాల వుంది. ఈ మధ్య నాకు వాడితో టచ్ పోయింది.

ఇప్పుడు తిరుపతిలో ప్రత్యక్షమయ్యేడు!

"వెళ్ళిపోదా మనుకుంటున్నామే-బస్సు టిక్కట్లుకూడా కొన్నానే."

"నో, నో! ఫరలేదు బ్రదర్. నా

అందము, మన్నిక, ఆకర్షణగల
పరిక్రొత్త రకాల చీరలకు
ప్రత్యేక నిలయం
వనిత శారీ సెంటర్
కొత్తగూడెం.




కేశవర్థినిని
మీరు తలకు రాసుకొనే నూనెలో కలిపి ఉపయోగిస్తే అధికంగా మంచి గుణాన్ని పొందుతారు. మీ తల వెంట్రుకలు ఒత్తుగా రోజు రోజుకీ పొడుగ్గా పెరుగుతాయి.
దక్షిణ భారతదేశపు సాంప్రదాయక కేశ సౌందర్య రహస్యమే కేశవర్ధిని. మీరు వాడుకొనే తలనూనెలో కేశవర్ధినిని కలిపి ప్రతీ రోజూ తలకురాసి తల చర్మానికి అంటేటట్లు చేయండి. మీ తల వెంట్రుకలు ఊడి పోకుండా జేసి ఆరోగ్యవంతంగా అందంగా పెరిగించడానికి ఇదేమంచి మార్గము ఇప్పుడే కేశవర్ధినిని ఉపయోగించడం మొదలు పెట్టండి.
కేశవర్ధిని సాధారణ తల నూనెకాదు. దీన్ని కొబ్బరినూనె లోనో లేక మీరు వాడే ఇతర తల నూనెలోనో కలిపి వాడాలి.
కేశవర్ధిని ప్రొడక్ట్స్, ఆర్కాటు రోడ్డు, మద్రాసు—600 087
OBM 3837/2 TG



తెలుగు సాంస్కృతిక సంఘ అధ్యక్షుడు శ్రీ మన్నే వెంకటరమణారావు ప్రసంగిస్తున్న దృశ్యం

## అమెరికాలో తెలుగు గ్రంథాలయం

గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం వారు ఈ మధ్య తెలుగు గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సంఘం సభ్యుల విరాళాలు ద్వారా ధనసేకరణ చేసి ఇండియానుంచి పుస్తకాలు తెప్పించారు. సాంస్కృతిక సంఘం అధ్యక్షులు శ్రీ మన్నె వెంకటరమణారావు ఈ ప్రారంభోత్సవమందు ముఖ్య అతిథులు శ్రీ ఈసమ్ రహమాన్‌గార్ని, శ్రీ నార్మన్ ఫింక్లర్‌ని, శ్రీమతి కోసివిస్కీని ఆహ్వానించారు. శ్రీ యుగంధరరావు లైబ్రరీని ఎలా స్థాపించినదీ వివరిస్తూ, పుస్తకాలు ఉంచడానికి అడిగినదే తడవుగా అవకాశాన్ని కల్పించిన మాంట్‌గోమరీ జిల్లా లైబ్రరీ వారికి, విరివిగా విరాళాలను సమకూర్చిన సభ్యులకూ ధన్యవాదాలు చెప్పారు.

ఇండియన్ ఎంబసీలో పనిచేస్తున్న శ్రీ రహమాన్ ఎంబసీ ద్వారా కొన్ని పుస్తకాలు సమకూర్చగలమని వాగ్దానం చేశారు. జిల్లా లైబ్రరీ డైరెక్టర్ శ్రీ ఫింక్లర్ మాట్లాడుతూ, ప్రాచీనమైన తెలుగుభాష వారి గ్రంథాలయాలలో ప్రవేశించినందుకు చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి అవకాశాన్ని కలుగజేసిన తెలుగు సాంస్కృతిక సంఘం వారికి ధన్యవాదాలని అన్నారు. ఈ విధంగా తెలుగు గ్రంథాలయం అమెరికా కమ్యూనిటీలో ప్రవేశించడం ఇదే మొదటిసారేమోనని శ్రీ రమణారావు అన్నారు.

ప్రస్తుతం ప్రాచీన, ఆధునిక సాహిత్యాలలో మూడు, నాలుగు వందల పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నవి, ఇవికాక రెండు, మూడు వందల పుస్తకాలకుపైగా ఆర్డరు పంపారు. ఇంకొక సంవత్సరం లోపుగా దాదాపు 1, 500 పుస్తకాలు సమకూర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

అమెరికా రాజధాని అయిన వాషింగ్‌టన్ నగరంలోనూ, పరిసర ప్రాంతాలలోను కలిపి సుమారు 300 తెలుగు కుటుంబములున్నవి. ఈ గ్రంథాలయం ఇక్కడవున్న తెలుగువారి సాహిత్యాభిలాషకు తార్కాణం.

---

కారులో డ్రాప్ చేస్తాను ఇవాళ నా ఆతిథ్యం స్వీకరించవలసిందే."

రవి తీసిన మొదటిఫొటో మా దంపతులది. అయిదు రూపాయలు బోణీ లక్ష్మి చేసింది.

"చెల్లెమ్మా, నీ దగ్గర తీసుకొనిన బోణీ సేఫ్ డిపాజిట్ లాకర్‌లో భద్రంగా దాచుకొంటాను."

నేనీ సంగతి మరచిపోయాను. ఆరు నెలల తరువాత రవి ఉత్తరం రాశాడు. ఇప్పుడు రోరింగు బిజినెస్ చేస్తున్నాడట!

* * *

ఆ ఊరికి కొత్తగా ట్రాన్స్‌ఫరయింది. మా ఆవిడ బోణీ సంగతి ఒక కూరల తాత కనిపెట్టేశాడు.

"అమ్మా, కాకరకాయలు, దొండకాయలు, బీరకాయలు, చిక్కుడుకాయలు, గోంగూర, తోటకూర," దండకం వల్లిస్తున్నాడు.

"కూరలున్నాయి తాతా"

"అమ్మా! మీరలాగంటే ఎల్లా? ఏదో ఒకటి తీసుకొని బోణీ చెయ్యండమ్మా"

మా ఆవిడ బోణీ చేసింది.

వాడు మధ్యాహ్నం రెండు గంటలకే గంప ఖాళీ చేసి "అమ్మగారూ నమస్కారమమ్మా! కూరలన్నీ అమ్మేశాను. కొంచెం మంచినీళ్ళు ఇవ్వండమ్మా" అంటూ మంచినీళ్ళు త్రాగి వెళ్ళాడు. ఆ వేళనుంచి రోజూ వాడి దినచర్య అదే!

లక్ష్మీ నేను ఒక కథ రాసేను. వారపత్రికకు పంపుతాను. పోస్టేజి స్టేంపు కొనడానికి బోణీ చెయ్యి"

"పోండి మీరెప్పుడూ హేళన చేస్తారు"

"ఇది హేళన కాదు లక్ష్మీ! సీరియస్‌గా అంటున్నాను. నీ చేతి బోణీవల్ల నా కథ మళ్ళీ తిరిగి "బూమెరేంగ్ కాకుండా రక్ష!"

"బూమెరేంగ్ అంటే ఏమిటండీ?"

"బూమెరేంగ్‌అంటే ఆస్ట్రేలియా దేశములో కొండజాతివారు వాడే ఆయుధం. అది దేనిమీదకు విసురుతామో దానినికొట్టి తిరిగి మళ్ళీ మన చేతిలోకి వస్తుంది విష్ణు చక్రంలా! అలాగే పత్రికకు పంపిన మన కథ మళ్ళా తిరిగి మన చేతిలోకి వస్తే దానిని "బూమెరేంగ్" అంటారు. మరి నీ చేతి బోణీకి యిది అగ్ని పరీక్షే!"

ఒకనాటి సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికి తిరిగివచ్చి ఈజీ చైరులో కూలబడ్డాను. మా ఆవిడ ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ కాఫీ పట్టుకువచ్చి నిలబడింది. సినిమా ప్రోగ్రామో, ఏదో వేసి వుంటుంది: లేకపోతే ఎప్పుడూ ఏదో పనిలో మునిగి తేలే మా ఆవిడ ఇంత ఎటెన్షన్ పేచేయ్యదు!

"ఏదండీ!"

"ఏం?"

"అదేనండీ మీ కథ బూమెరేంగ్ అయిందండి."

కాఫీ ఒక గుక్కలో తాగేశాను. మా ఆవిడ "జాగ్రత్త వేడిగా వుం"దన్నా లక్ష్యం చెయ్యకుండా. నోరు కాలింది. పెరటి చెట్టు మందుకి పనికిరాలేదు! ★

